
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 15 ఆగస్టు 2025 పేజీలు : 10





నదీ పరివాహక ప్రజలు
## అప్రమత్తంగా ఉండాలి....!

- మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దు
- ఎలాంటి విపత్తు సంభవించినా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలి
- ఇర్కిగూడెం వద్ద కృష్ణానదిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

2



11

### మువ్వన్నెల జెండా రంగుల విద్యుత్ కాంతులతో పరుగులు తీస్తున్న కృష్ణమ్మ

దొంగ ఓట్లతో
# ప్రజాస్వామ్యం ఖూనీ



దొంగ ఓట్లతో బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు.
గురువారం నల్లగొండలో నిరసన వ్యక్తం చేశారు.

- ఆధారాలతో దొంగ ఓట్లను బయటపెట్టిన రాహుల్ గాంధీ
- ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం
- దొంగ ఓట్లతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి
- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి
- దొంగ ఓట్లపై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నల్లగొండలో నిరసన

10లో

3లో

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

డీఈవో బొల్లారం బిక్షపతి

హాలియా,ఆగస్టు14(ప్రజా జ్యోతి) :

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నల్లగొండ జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. గురువారం హాలియా పట్టణంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహాల్లో నివసించే విద్యార్థులకు పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కల్పించారు. హాస్టల్స్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒక వేదిక అని అన్నారు.సద్వినియోగం చేసుకున్నట్లయితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటు oదని తెలిపారు.కార్యక్రమంలో ఆయన వెంట రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## బోనం...వైభవం

వేములపల్లి ఆగస్టు 14 ప్రజా జ్యోతి :-



వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో గురువారం ముత్యాలమ్మ తల్లి కి శ్రావణ మాస బోనాల జాతర వైభవంగా నిర్వహించారు. నెత్తిన బోనంతో పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుల మధ్య వీధుల గుండా ఊరేగింపుగా అమ్మవారి చెంతకు చేరి ప్రదిక్షణలు చేశారు. భక్తిశ్రద్ధలతో ప్రదక్షణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.



## గంజాయి సరదాగా సేవించినా జైలుకే..

డిఎస్పి శివరాంరెడ్డి

గంజాయి సరదాగా సేవించిన జైలుకే వెళ్తారని డిఎస్పి శివరాం రెడ్డి అన్నారు. నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మెరుపు దాడులలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన యువ కులను అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.



## అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌లలో పటిష్ట నిఘా పెట్టాలి

- స్థానిక అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వార్త 2లో

# నదీ పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....!

**మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దు**

**ఎలాంటి విపత్తు సంభవించినా కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలి**

**ఇర్కిగూడెం వద్ద కృష్ణానదిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



మిర్యాలగూడ, ఆగస్టు 14,(ప్రజాజ్యోతి): భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదులు, వాగుల వెంట ఉండే పరివాహక గ్రామాల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. గురువారం దామరచర్ల మండలంలోని ఇర్కిగూడెం వద్ద కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో చేపలు పట్టేందుకు మత్స్యకారులు నదిలోకి వెళ్ళొద్దన్నారు. ఇప్పటికే ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో వరద పోటెత్తుతుందని, దీనికి తోడు భారీ వర్షాలు కూడా పడితే నదులు ప్రమాద స్థాయి లో ప్రవహిస్తాయని దీనివలన నది తీరప్రాంతాలలో, లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైతే ఇళ్లను ఖాళీ చేసి ఎగువ ప్రాంతాల్లో ఉన్న షెల్టర్ జోన్లలో ఉండాలన్నారు. వరద ప్రవాహంతో పాటు విష జంతువులు వచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని కోరారు. మూడు రోజులపాటు నది పరివాహ ప్రాంతంలోకి ప్రజలు ఎవరు వెళ్లకుండా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని తహసీల్దార్ జవహర్లాల్ ను ఆదేశించారు. ఏ విపత్తు సంభవించినా సహాయం కోసం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసిల్దార్ జవహర్లాల్, తదితరులు ఉన్నారు.

# గంజాయి సరదాగా సేవించినా జైలుకే.. డిఎస్పి శివరాంరెడ్డి

నల్గొండ ఆగస్టు 14(ప్రజా జ్యోతి) గంజాయి సరదాగా సేవించిన జైలుకే వెళ్తారని డిఎస్పి శివరాం రెడ్డి అన్నారు. నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మెరుపు దాడులలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన పదిమంది యువకులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1.65 కిలోల 30 వేల రూపాయలు విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సేవిస్తున్న అమ్ముతున్న నలుగురిని రిమాండ్ చేసి జైలుకు తరలించారు. గంజాయి సేవించిన మిగతా ఆరుగురిని రిహాబిటేషన్ సెంటర్ కు కౌన్సిలింగ్ కొరకు తరలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా మరియు ఆస్తి సంబంధిత నేరాలను అరికట్టే దిశలో నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి ఆధ్వర్యంలో వన్ టౌన్ సిఐ వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మరియు ఎస్.ఐలు సిబ్బంది కలిసి నల్లగొండ పట్టణంలోని మునుగోడు రోడ్డు మిర్యాలగూడ రోడ్ జూబ్లీహిల్స్ కాలనీ ల ప్రాంతాల వద్ద గంజాయి సేవిస్తున్న మరియు విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్ చేసాం అన్నారు. ఈ కేసులు చేదించిన వారిలో ఎస్సై లు జె.గోపాలరావు , కె.సతీష్ మరియు ఏ ఎస్సై లు వెంకటయ్య, వెంకటేశ్వర్లు సిబ్బంది రబ్బాని షకీల్ శ్రీకాంత్ శంకర్ ఆంజనేయులు రమాదేవి మహేశ్వరి సైదులు శ్రీనివాస్ లను ఎస్పీ అభినందించారు.

# అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లలో పటిష్ట నిఘా పెట్టాలి

**యూరియా, బియ్యం, ఇసుక అక్రమంగా బయటికి వెళ్లొద్దు**

**స్థానిక అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**వాడపల్లి సరిహద్దు చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ**

మిర్యాలగూడ, ఆగస్టు 14,( ప్రజాజ్యోతి ): ఒక్క బస్తా యూరియా కానీ, పిడిఎస్ బియ్యం కానీ, ఇసుక కానీ సరిహద్దు దాటి ఇతర రాష్ట్రాలకు వెళితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. గురువారం దామరచర్ల మండలంలోని వాడపల్లి వద్ద ఉన్న అంతర్ రాష్ట్ర సరిహద్దు పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతరాష్ట్ర సరిహద్దు చెక్పోస్టుల మీదుగా యూరియా, పిడిఎస్ బియ్యం, ఇసుక ఇతర రాష్ట్రాలకు తరలి వెళుతుందన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో అన్ని చెక్పోస్టుల వద్ద పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వాడపల్లి చెక్పోస్ట్ వద్ద అక్రమ రవాణా జోరుగా సాగుతుందన్న ఆరోపణల నేపథ్యంలో సీసీ కెమెరాలతో పాటు వివిధ శాఖల అధికారులతో పటిష్టమైన నిఘాను పెంచి కట్టుదిట్టంగా అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డిని ఆదేశించారు. ఒకవేళ అనుమతి ఉన్న బియ్యం ఇతర ప్రాంతాలకు చెక్పోస్ట్ మీదుగా వెళుతున్నప్పుడు అందుకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించాలని, ఎక్కడినుండి తీసుకు వెళుతున్నారో బ్యాచులతో సహా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. జిల్లా నుండి ఎట్టి పరిస్థితుల్లో యూరియా ఒక్క బస్తా కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లకూడదని, స్థానిక తహసీల్దార్ తరచుగా ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసీల్దార్ జవహర్ లాల్ తదితరులు ఉన్నారు.



# ది మిర్యాలగూడ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్ష కార్యదర్శులుగా కొంపల్లి గోవర్ధన్, కర్నాటి శ్రీధర్**

మిర్యాలగూడ, ఆగస్టు 14,( ప్రజాజ్యోతి ): పట్టణంలోని ది మిర్యాలగూడ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు పట్టణంలోని అసోసియేషన్ భవనంలో నిర్వహించారు. అసోసియేషన్ లో మొత్తం 309 మంది సభ్యులకు గాను 300 మంది సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్షుడిగా కొంపల్లి గోవర్ధన్ మూడవసారి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కర్నాటి శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా చిదురాల శ్రీనివాస్, కోశాధికారిగా నల్లమెట్ల నరేష్ యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా




రషీద్ లు ఎన్నికయ్యారు. ఈఎన్నికల్లో రెండు ప్యానల్ వారు పోటీ పడగా కొంపల్లి గోవర్ధన్ ప్యానెల్ సభ్యులు మొత్తం మెజార్టీ సాధించి గెలుపొందారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను మండల దుకాణాల నిర్వాహకులు అభినందించారు.

# నిజాంనగర్ బీటి రోడ్డు నిధులు మంజూరు అయిన నిర్మాణంలో జాప్యం.

**వర్షాలకు రోడ్డు బురద మయమై ప్రయాణికులు అనేక ఇబ్బందులు**

**బీటి రోడ్డు నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది.**

దేవరకొండ, ఆగస్టు 14(ప్రజాజ్యోతి) నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండలం నిజాంనగర్ గ్రామానికి బీటీ రోడ్ లేక మట్టి రోడ్డుతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు మట్టి రోడ్ కాస్త గుంతల మయంగా మారి, నీటి గుంతలతో బురద మయంగా మారి గ్రామానికి వెళ్లకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో దాసరి నెమలిపూర్ నుంచి వయా



ఆకుతోటపల్లి, నిజాంనగర్ మీదుగా చెరుకుపల్లి పి.డబ్ల్యు.డి రోడ్డు వరకు 10.50 కిలోమీటర్ల ఒక కోటి 40 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. టెండర్ ప్రక్రియ పూర్తి అయినప్పటికీ బీటీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామానికి వెళ్లాలంటే ప్రజలు నాన ఆవస్థలు పడాల్సిన పరిస్థితి ఎదురయింది. నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తి అయిన పనులు ప్రారంభించకపోవడం పట్ల అధికారం నిర్లక్ష్యం కనిపిస్తుంది. తక్షణమే సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి పనులు ప్రారంభించాలని నిజాంనగర్ ప్రజలు కోరుతున్నారు.

**అధికారులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించాలి. -వింజమూరు శేఖర్**



ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నిజాం నగర్ గ్రామం రోడ్డు పూర్తిగా బురద మయంగా మారి గుంతల్లో నీరు నిలిచి ఈ రోడ్డు గుండా నిజాంనగర్ గ్రామానికి వెళ్లాలంటే గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి దాసరినెమలి పూర్ నుంచి వయా ఆకుతోటపల్లి, నిజాంనగర్ మీదిగా చెరుకుపల్లి పి డబ్యూ డి రోడ్డు వరకు బిటి రోడ్డు పనులు ప్రారంభించి ఆ గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని వింజమూరి శేఖర్ అధికారులను కోరారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమానికి సిద్ధం అని హెచ్చరించడం జరిగింది అని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన మండల అభివృద్ధి పరిషత్ అధికారి



**వలిగొండ ఆగస్టు 14 ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం రెడ్ల రేపాక గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గురువారం మండల అభివృద్ధి పరిషత్ అధికారి జలంధర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి బిల్లులు పొందాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**ఆలేరు, ఆగష్టు 14(ప్రజా జ్యోతి):**

స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఆలేరు పట్టణంలోని జాతీయ రహదారిపై హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. రైల్వే గేట్ నుండి బస్టాండ్ వరకు బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రమే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేవారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఇప్పుడు ప్రతి పౌరుడు హర్ ఘర్ తిరంగా ద్వారా జెండాను ఆవిష్కరిస్తున్నారు. కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కోకన్వీనర్ కామిటికారి కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దశరథ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వడ్డెమన్ నరేందర్, భోగ శ్రీనివాస్, పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు ఏలగల వెంకటేష్, శేషత్వ అమరేందర్, నాయకులు సుభాష్, బైర్ మహేందర్, వడ్డేపల్లి కిషన్, పంపరి లక్ష్మీనారాయణ, కళ్లెపు యాదగిరి, ఐలి సందీప్, ద్వారపు రమణ, పూల హనుమంత్, గాజుల సారయ్య, కృష్ణమూర్తి, సుక్కరాజు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు మూసీ వంతెనపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలి

### సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి

**వలిగొండ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**




పొద్దుటూరు గ్రామం నుండి వర్కట్పల్లి గ్రామానికి వెళ్లే మూసి వంతెన పై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు గురువారం ప్రొద్దుటూరు గ్రామంలో మూసి వంతెనపై ఉధృతంగా ప్రవహిస్తున్న నీటి వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ,పాలకులు మారిన ప్రొద్దుటూరు మూసీ నదిపై బ్రిడ్జిని నిర్మాణం చేపట్టలేకపోయారని దీంతో ఈ మూసి నదిపై నుండి గ్రామంలోని అనేకమంది నిరుద్యోగులు చౌటుప్పల్ ప్రాంతంలో పరిశ్రమల్లో పని చేసేవారు ప్రతిరోజు ప్రయాణం చేస్తుంటారని అదేవిధంగా మూసి పక్కన గల పంట పొలాలకు నిత్యం రాకపోకలు కొనసాగించడానికి వెళ్తుంటారని వారితోపాటు చౌటుప్పల్ మరియు పోచంపల్లి ప్రాంతాల్లో వివిధ పనుల నిమిత్తం వెళ్లే అనేకమంది ప్రయాణికులు అకాల వర్షాలు వచ్చినప్పుడు మూసి పై నుండి నీరు ఉధృతంగా ప్రవహించి రాకపోకలు కొనసాగించడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆ సమయంలో వారు వలిగొండ మీదుగా సుమారు 25-నుండి 30 కిలోమీటర్లు అదనంగా ప్రయాణం చేయాల్సి వస్తుందని వెంటనే ఈ మూసి వంతెనపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక ప్రభుత్వాలు,పాలకులు అధికారాన్ని చేపట్టిన నూతన హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేపట్టలేకపోయారని ప్రస్తుత ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎదుల్లగూడెం రైల్వే బ్రిడ్జి భారీ వర్షాలు వచ్చినప్పుడు పూర్తిగా నిండిపోయి ప్రయాణికులు ఆ మార్గం ద్వారా ప్రయాణించడానికి తీవ్రమైన ఇబ్బంది జరుగుతుందని అండర్పాస్ నిర్మాణం చేపట్టిన మార్గం సక్రమంగా లేకపోవడంతో ఏదుళ్ళగూడెం, పొద్దుటూరు గ్రామాలకు వెళ్లడానికి తీవ్రమైన ఇబ్బందులు జరుగుతున్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించాలని మార్గాన్ని ప్రయాణికులకు అనుకూలంగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,మాజీ సర్పంచ్ ఏలే కృష్ణ, శాఖ కార్యదర్శి వలస లింగం,నాయకులు పలుసం బాలయ్య,బత్తుల నరసింహ, భూమి బాలశంకర్,బొడ్డు శంకర్, పెద్ద బోయిన భీమరాజు, దండు వేణు, ధను ంజయ, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి...!

### సరిపడా మందులతో సిబ్బంది సంసిద్ధులు కావాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### దామరచర్ల పిహెచ్సి ఆకస్మిక తనిఖీ

**మిర్యాలగూడ, ఆగస్టు 14,( ప్రజాజ్యోతి ):**

నిరంతర వర్షాల నేపద్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడితే సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన మందులను సిద్ధం చేసుకోవాలని, వైద్యులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. గురువారం దామరచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లు,మందుల స్టాక్, ఆపరేషన్ థియేటర్ పేషెంట్ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులతోపాటు, ప్రజలు పాము తేలుకాటు వంటి వాటికి గురై ఆస్పత్రికి వచ్చిన వెంటనే చికిత్స అందించేందుకు యాంటీ వీనం, ఇతర మందులు ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎన్ని మందులు అందుబాటులో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. మండలంలో లోతట్టు ప్రాంతాలు ఎక్కువగా ఉన్నందువలన సీజనల్ వ్యాధులు అధికంగా ప్రభలే అవకాశం ఉందని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, ప్రాథమిక వైద్యానికి కేంద్రం ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు సరిపడా మందులతో ఇబ్బంది గా ఉండాలని కోరారు. పీహెచ్సీ పరిధిలోని పాఠశాలలను ప్రతి గురువారం వైద్యాధికారి తప్పనిసరిగా సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా జి ఈ, సీజనల్ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేయాలని ఆదేశించారు. వైద్య సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మండల వైద్యాధికారి నాగేశ్వరరావు, తహసిల్దార్ జవహర్ లాల్, డిటి సైదులు తదితరులు ఉన్నారు.

# అత్యవసర సమయంలో 100కు డయల్ చేయండి.

### మహిళా పోలీస్ స్టేషన్ సబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అర్జునయ్య

**భువనగిరి,ఆగస్ట్ 14(ప్రజాజ్యోతి**

)మహిళలు అత్యవసర సమయంలో 100 నెంబర్ కు డయల్ చేయాలని ఉమెన్ పి ఎస్, ఇన్స్పెక్టర్ అర్జునయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్లో మహిళలకు, భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ ప్రదేశాలలో,అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని,అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అపరిచిత వ్యక్తుల నుంచి తిరుబండారాలు ఏది ఇచ్చినా కూడా తీసుకోకూ డదని,ఎవరైనా చెడుగా ప్రవర్తించిన 100కు డయల్ చేయాలని సూచించారు. విద్యార్థినీలను ఎవరైనా ఆకతాయిలాలు వేధిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణ,ఉమెన్ ఎస్సై అండాలు, ఏఎస్ఐ రాములు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ చారి,కానిస్టేబుల్ హరీష్ ఉమెన్ కానిస్టేబుల్స్ తిరుపతమ్మ, రజితలు పాల్గొన్నారు.



# జాతీయ జెండాలతో ఎన్సిసి విద్యార్థులు

**ఆలేరు, ఆగస్టు 14(ప్రజా జ్యోతి):**



ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు మంజుల, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎన్‌సిసి ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, 2022లో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో కేంద్ర హెూం శాఖ ఈ అవకాశాన్ని కల్పించిందని, గత ఏడాది కూడా దేశవ్యాప్తంగా ప్రజలు తమ ఇళ్లపై జెండా ఎగురవేశారని గుర్తుచేశారు. ఈ రోజు నుండి ఆగస్టు 15 వరకు జెండా ఎగురవేసి, ఆగస్టు 16న భద్రపరచాలని సూచించారు. జాతీయ పతాకం మన స్వాభిమానానికి, సార్వభౌమత్వానికి చిహ్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేఘరాజు, సీనియర్ కాడెట్లు మర్ల సాయి కుమార్, పాము శివ, వినయ్, భరత్, మనోజ్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటరెడ్డి మృతి బాధాకరం.



**నడిగూడెం, ఆగస్టు 14, ప్రజా జ్యోతి:**

ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి. మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రణబోతు వెంకటరెడ్డి మృతి బాధాకరమని కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు గురువారం వెంకట రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు పార్టీకి గ్రామానికి వెంకట్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి టీపీసీసీ డెలిగేట్ చింతలకుంట్ల లక్ష్మీనారాయణ జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, ఉపాధ్యక్షులు దున్న శ్రీను ,మాజీ సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ, విష్ణువర్ధన్ రెడ్డి ,సురేందర్ రెడ్డి ,నలినిరెడ్డి, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, నాగయ్య, విజయ్, దినేష్, శ్రీకాంత్, విశ్వనాథ్ రెడ్డి, తదితరులు నివాళులర్పించారు....

# సామాజిక కార్యకర్త సుధీర్ కు సోషల్ సామ్రాట్ అవార్డు ..గంగాధరి సుధీర్

**ఆలేరు, ఆగస్టు 14(ప్రజా జ్యోతి):**



సామాజిక రంగంలో స్వచ్ఛంద సేవలందిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్‌కు 2025 సంవత్సరానికి గాను సోషల్ సామ్రాట్ అవార్డు కు ఎంపికయ్యారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అందించే ఈ అవార్డును 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 17న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు. అవార్డుకు ఎంపికైనందుకు పలువురు ఆయనను అభినందించారు.

# టైమ్ స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**హాలియా,ఆగస్టు14((ప్రజా జ్యోతి) :**



హాలియా పట్టణంలోని టైమ్ స్కూల్ లో ముందస్తుగా గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా చిన్నారులు చిన్నికృష్ణులు, ముద్దులొలికే గోపికమ్మల వేషధారణ నృత్యాలతో పలువురుని మంత్ర ముగ్ధులను చేసి ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వివిధ కార్యక్రమాల ద్వారా ప్రదర్శించాలని సూచించారు. క్రమశిక్షణ పట్టుదలతో చదవాలని తెలిపారు. రానున్న రోజుల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ కత్తి కోటిరెడ్డి,ప్రిన్సిపాల్.వర్ష, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనంతగిరిలో ఘనంగా తిరంగ యాత్ర

**అనంతగిరి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):**



ఎంతోమంది సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారని, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వారందరినీ స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అనంతగిరి మండల భాజపా అధ్యక్షుడు చిం తకుంట్ల సతీష్ పేర్కొన్నారు. స్వాతం త్ర్యం సిద్ధించి 78 ఏళ్లు పూర్తవుతున్న సంద ర్భం గా అనంతగిరి మండల కేంద్రంలో గురువారం భాజపా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర చేపట్టారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ వెంకటేష్ బాబు, జిల్లా నాయకులు వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిద్దయ్య, యాకూబ్ ,వికాస్ రెడ్డి ,ఓరుగంటి పురుషోత్తం, రాధాకృష్ణ ,కొల్లు రవి, శ్రీను, భూమా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన అవగాహన కొరకు గురుకుల ఎన్.సి.సి క్యాడెట్ల ర్యాలీ

**నాగార్జునసాగర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**


ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం యొక్క ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేందుకు గురువారం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ఎన్.సి.సి క్యాడెట్లు 31టి నల్గొండ బెటాలియన్ అధికారుల ఆదేశానుసారం హిల్ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రధానమంత్రి ఆరోగ్య యోజన ప్రాముఖ్యత స్లోగన్నును పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్సిసి క్రెడిట్లకు అధికారులు దాని ప్రాముఖ్యతను వివరించారు .ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన( %ాపీజీూ%) అనేది కేంద్ర ప్రాయోజిత పథకం. దీనికి పూర్తిగా ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ యొక్క ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిధులు పంచబడతాయి.( పధానమంత్రి జనయోజన దాదాపు 10.74 కోట్ల పేద దుర్బల కుటుంబాలకు (సుమారు 50 కోట్ల మంది లబ్ధిదారులు) ద్వితీయ మరియు తృతీయ ఆసుపత్రిలో చేరేందుకు ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ.5 లక్షల వరకు ఆరోగ్య కవరేజీని అందిస్తుంది. ప్రధానమంత్రి జన యోజన అనేది అర్హత ఆధారిత పథకం. ఎస్.ఈ.సి.సి డేటా ప్రకారం పేద, దుర్బల కుటుంబాలను లేమి,వృత్తిపరమైన ప్రమాణాల ఆధారంగా ఈ పథకం కవర్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ రవికుమార్,ఏటిపి సంతోష్, గణేష్,మల్లికార్జున్ రావు పాల్గొన్నారు.



# ఆలేరు పట్టణంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**అఖిలపక్షం కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం**

**ఆలేరు, ఆగస్టు 14(ప్రజా జ్యోతి):** (



పజల అవసరాల దృష్ట ఆలేరు పట్టణంలో ఆధార్ సెంటర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని అఖిలపక్షం కమిటీ కన్వీనర్ పసుపునర్ వీరేశం అన్నారు. గురువారం ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం, మున్సిపాలిటీ అయిన ఆలేరు పట్టణంలో ఆధార్ సెంటర్ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పసుపునూరి వీరేశం ఆందోళన వ్యక్తం చేశారు. ఆధార్ సవరణలు, కొత్త కార్డు కోసం ప్రజలు జనగామ, భువనగిరికి వెళ్లాల్సి వస్తోందని, దీంతో డబ్బు, సమయం వృథా అవుతున్నదని తెలిపారు. వెంటనే ఆలేరు పట్టణంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చింతపల్లి ఆగస్టు14 (ప్రజాజ్యోతి)శ్రీ కృష్ణాష్టమి వేడుకలు చింతపల్లి మండలంలోని కుర్మేడు ఎక్స్ రోడ్ లో ఉన్న నవోదయ పాఠశాలలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు,గోపిక రాధాల వేషధారణతో అలరించారు. రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. వెన్న కుండలతో బాలబాలికల ముచ్చటగొలిపింది. పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వేషధారణ ఆకట్టుకుంది. విద్యార్థులతో కలిసి పాఠశాల కరస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్ ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు వంశీకృష్ణ,పాండు,వెంకటేష్, సంధ్యారాణి, మాలతీ,కావ్య,మమత,అమిన్, శివాని,స్వప్న,శిరీష ,దీపిక, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కాలువలను తలపిస్తున్న రోడ్లు... ఇబ్బంది పడుతున్న ప్రజలు

### పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 14,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం ఐలాపురం, కుంట కింది తండా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, వెళ్లే దారిలో రైల్వే ట్రాక్ అండర్ పాస్ ల కింద వర్షపు నీరు చేరి కాల్వలను తలపించే విధంగా ఉందని ఆ మార్గం గుండా పోయే ప్రజానీకం కార్మికులు, రైతాంగం, తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా వారి వాహనాలలో మొత్తం నీరు చేరి ఆర్థికపరమైన నష్టాన్ని కూడా భరించాల్సిన పరిస్థితి ఉన్నదని, కావున తక్షణమే మండల అధికారులు అక్కడ పర్యటించి ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో అక్కడ పరిస్థితులను పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఐలాపురం కుంట కింది తండాలో ఉన్నటువంటి రైతాంగం తెల్లారి జామున ఆకుకూరలు అమ్ముకోవడానికి మార్కెట్




వస్తుంటారని,వారు ఈ ప్రాంతం నుంచి పోవాలంటే భయబ్రాంతులకు గురవుతున్నారని వారు తెలిపారు. అదేవిధంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఆటోల ద్వారా బస్సు ద్వారా పోయోటోళ్లు కూడా ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పిల్లుట్ల సైదులు,పోలేపల్లి గోవిందరెడ్డి,నాగేశ్వరరావు, ఆశీర్వాదం, శ్రీను నాయక్ బాలాజీ,రఘు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**చింతపల్లి ఆగస్టు14 (ప్రజాజ్యోతి)**

శ్రీ కృష్ణాష్టమి వేడుకలు చింతపల్లి మండలంలోని కుర్మేడు ఎక్స్ రోడ్ లో ఉన్న నవోదయ పాఠశాలలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు,గోపిక రాధాల వేషధారణతో అలరించారు. రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. వెన్న కుండలతో బాలబాలికల ముచ్చటగోలిపింది. పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వేషధారణ ఆకట్టుకుంది. విద్యార్థులతో కలిసి పాఠశాల కరస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్ ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వంశీకృష్ణ,పాండు, వెంకటేష్, సంధ్యారాణి, మాలతీ,కావ్య, మమత, అమిన్, శివాని,స్వప్న ,శిరీష, దీపిక, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంఘీభావనిధి విరాళాల సేకరణ

### కార్మిక వర్గ అంతర్జాతీయతను చాటుదాం

**నాంపల్లి, ఆగస్టు,14(ప్రజా జ్యోతి):**

అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా ఉందామని, కార్మిక వర్గ అంతర్జాతీయతను చాటుదామని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలో క్యూబా సంఘీభావనిధి విరాళాల సేకరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులు అన్ని రంగాల కార్మికులు గురువారం క్యూబా ప్రజలు ఉన్న పరిస్థితుల్లో అనేక రూపాల్లో అంతర్జాతీయ సంఘీభావం అవసరం ఎక్కువగా ఉన్నదని అన్నారు. క్యూబన్ విప్లవ సారథి కామ్రేడ్ ఫెడరల్ కాస్ట్రో శతజయంతి మరియు క్యూబా విప్లవ 66వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్థిక, వస్తు రూపంలో సంఘీభావం తెలియజేయాలని,ప్రపంచంలో ఏ కార్మికుడు, ప్రజలు కష్టంలో ఉన్న వారికి అండగా సిఐటియు నిలబడుతుందని అన్నారు. అందుకోసమే సిఐటియు క్యూబా సంఘీభావ నిధి విరాళాల సేకరణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్యూబా పై అమెరికా విధిస్తున్న ఆంక్షలను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి చేసిన 31 తీర్మానాలను అమెరికా తిరస్కరించిందని, క్యూబా వ్యతిరేక శక్తులకు టెర్రరిస్టులకు మిలియన్




డాలర్లను ఖర్చు చేస్తూ క్యూబాను అస్థిరపరిచేందుకు అమెరికా నిరంతరం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. భారతదేశ ప్రభుత్వ రంగ పరిశ్రమల నాశనం వెనుక అమెరికా హస్తం ఉంది. మన కార్మిక చట్టాలు అన్నింటిని రద్దుకు అమెరికా ఒత్తిడే కీలకమని అన్నారు ఈ కార్యక్రమంలో నాంపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది మరియమ్మ, ఈరమ్మ, రాములమ్మ సులోచన, వెంకటేష్, వకీరు, చంద్రమ్మ, హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పూల శివ, తదితరులు పాల్గొన్నారు.

## వరదల పరిస్థితిని మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి దృష్టికి తీసుకెళ్తా :

**నడిగూడెం, ఆగస్టు 14 ,ప్రజా జ్యోతి:**



రాష్ట్ర మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఆదేశం మేరకు నడిగూడెంలో ముంపునకు గురైన ఎస్సీ,బీసీ కాలనీ ముంపు ప్రాంతాలను పిసిసి డెలికేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి గురువారం సందర్శించారు. లోతట్టు ప్రాంతాలను, మునిగిన ఇళ్ళను, వరద నివారణ చర్యలను పరిశీలించారు. వరదల తీవ్రతను, ముంపు పరిస్థితిని రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకొని ప్రజలకు అండగా ఉంటామని ఉత్తమ్ దంపతులు పక్షాన బాధితులకు హామీ ఇచ్చారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దున్న శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దున్న లింగయ్య, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## గుంతలమైన రోడ్లను ఆర్ అండ్ బి అధికారులతో పరిశీలించిన ఎమ్మెల్యే

**వలిగొండ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని అక్కంపల్లి,మాందాపురం, టేకులసోమరం



గ్రామాల వద్ద ఆర్ అండ్ బి రోడ్డు పై వర్షాకాలం వలన గుంతల మయమైన రోడ్లను గురువారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో వర్షాలకు గుంతలమైన రోడ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తి రెడ్డి,కంకల కిష్టయ్య,నాయకులు పబ్బు ఉపేందర్ బోస్, బత్తిని లింగయ్య గౌడ్,గరిసే రవి, పల్సం సతీష్ గౌడ్,బత్తిని సహదేవ్ గౌడ్, చిలుగూరి సత్తి రెడ్డి, ఉలిపే మల్లేశం,బత్తిని నగేష్ గౌడ్,వరుణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడి యూత్ ఐకాన్ ర్యాలీకి ఏర్పాట్లు

### బి ఆర్ ఎస్ పార్టీ యువజన సభ్యులు

**ఆలేరు, ఆగష్టు (ప్రజా జ్యోతి)**

: మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఆగస్టు 16న యూత్ ఐకాన్ ర్యాలీ నిర్వహించనున్నట్టు యువజన నాయకుడు బండ జహంగీర్ తెలిపారు. ఆలేరు మండల గెస్ట్ హౌస్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో బండ జంగీర్ మాట్లాడుతూ ఈ ర్యాలీ ఉదయం 9 గంటలకు యాదగిరిగుట్ట వైకుంఠ ద్వారం వద్ద శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దర్శనం అనంతరం ప్రారంభమై, గుండ్లపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్ వరకు రెండు వేల మంది యువతీ, యువకులతో కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



అమ్మ గారి క్రాంతి, కెమిడి సిద్ధేశ్వర, నిడిగొండ ప్రవీణ్, తాడురి రాజశేఖర్, బుట్టల శేఖర్, కళ్లెం రవి, బైరపాక సుప్రదీప్, దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు జలమయమైన ఎస్సీ, బీసీ కాలనీలు

**నడిగూడెం, ఆగస్టు 14, ప్రజా జ్యోతి:**

?గడిచిన రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నడిగూడెం మండల కేంద్రంలో గల ఎస్సీ, బీసీ కాలనీలు నీట మునిగాయి. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇళ్ళలోకి మోకాళ్ళ లోతు వర్షపు నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ భవన్ ప్రాంతంలోని నివాసాలు పూర్తిగా జలమయమయ్యాయి. గత్యంతరం లేక పక్క వీధుల్లో ఉన్న బంధువుల ఇళ్లలో తలదాచుకుంటున్నారు. ?వర్షపు నీరు ఇళ్ళలోకి చేరడంతో ప్రజలు ఆహారం,తాగునీరు లేక అవస్థలు పడుతున్నారు.అలాగే, తమ విలువైన సామగ్రి, గృహోపకరణాలు తడిసిపోయాయని, ప్రభుత్వ అధికారులు తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. వర్షపు నీటిని బయటకు పంపేందుకు కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, తహసిల్దార్ సరిత, ఎస్ఐ జి అజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి లు సహాయక చర్యలు చేపట్టి జెసిపి తో రోడ్డును కట్ చేసి వరద నీరు వెళ్లేందుకు చర్యలు చేపట్టారు.





**ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి: బాధితుడు రవి.**

**రాత్రి నుండి భోజనం లేదు. వరద బాధితుడు వెంకన్న.**

గురువారం కురిసిన భారీ వర్షాలకు గ్రామంలో వరద ఉధృతి వల్ల ఎస్సీ కాలనీలో ఇండ్లు నీటి మునగడంతో వంట చేసుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు మాకు తాగిన ఏర్పాట్లు చేయలేదని బాధితులు ఆవేదన చెందుతున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ సుదీర్ గురువారం ఉదయం అల్పాహారం అందించారని తెలిపారు.ఇంకా రెండు మూడు రోజులు మేము వంట చేసుకునే స్థితిలో లేమని ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని కోరారు.

నడిగూడెంలోని ఎస్సి, బిసి కాలనీలు ప్రతి ఏటా వర్షాలు వచ్చినప్పుడు ముంపునకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, ముంపునకు కారణమైన చౌదరి చెరువు అలుగుకు పూర్తిస్థాయిలో శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని అప్పుడు మాత్రమే ముంపు బారి నుండి ఎస్సీ, బీసీ కాలనీలు ముంపుకు గురి కాకుండా ఉంటాయని అందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వాగుకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ షాక్ కు గురై పాడి గేదె మృతి.

**రాజాపేట ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**



రాజాపేట మండల పరిధిలోని రేణికుంట గ్రామానికి చెందిన రైతు దాసరి స్వామికి సంబంధించిన పాడిగేదే గురువారం ఉదయం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. బావి దగ్గర మేత మేస్తున్న సమయంలో సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ విద్యుత్తు వైరు వల్ల షాక్ కు గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సుమారు లక్ష రూపాయల విలువైన పాడిగేదే మృతి తో రైతు కుటుంబానికి జీవనాధారం ఇబ్బందిగా మారనుందని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరారు.

## రాజాపేట హై స్కూల్ మాజీ ఇన్చార్జి హెచ్ఎం సట్టు జయంత సస్పెండ్.....

**ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు నిరూపణ కావడంతో నిర్ణయం....**

**రాజాపేట, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**

రాజాపేట ఉన్నత పాఠశాల మాజీ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు, స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) టీచర్ సట్టు జయంత ను సస్పెండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా డిఇఓ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యాశాఖ అధికారులు రెండు దఫాలుగా ప్రత్యేక బృందం చే విచారణ జరిపిన తరువాత నిర్ణయం తీసుకున్నారు. కొన్ని ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు, పీఎంశ్రీ నిధులను దుర్వినియోగం చేసినట్లు కనుగొన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని కూడా ప్రత్యేకంగా విచారణ జరిపారు. దీంతో ఆమెపై వచ్చిన ఆరోపణలు నిరూపించబడ్డాయి.తెలంగాణ సివిల్ సర్వీసెస్ రూల్స్, 1991లోని రూల్ 8 లోని సబ్-రూల్ (1) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటున్న జయంతను ప్రజా ప్రయోజనం దృష్ట్యా సస్పెన్షన్లో ఉంచారు. క్రమశిక్షణా చర్యలు ముగిసే వరకు ఆమె సస్పెన్షన్లో కొనసాగుతారాణి తెలిపారు.

# రాజపేటలో గుంగిడి సునీత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం : సట్టు

**రాజాపేట ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**

మాజీ ప్రభుత్వ విప్పు , ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత జన్మదినం 16వ, తేదీ సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ తెలిపారు. గురువారం రాజపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ కోపరేట్ బ్యాంక్ చైర్మన్ చింతలపూడి భాస్కర్ రెడ్డి సర్పంచ్ ఫోరం



రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి రైతు జలసాధన సమితి అధ్యక్షుడు ఎర్ర గోగుల జశ్వంత్ సోషల్ మీడియా అధ్యక్షుడు గంధమల్ల సురేష్ భూపతి బాలరాజ్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉపేందర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో పీఎంజే ప్రదర్శన అమ్మకాలు ప్రారంభం

**కోదాడ టౌన్, ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి):**

ప్రముఖ బంగారు,వజ్రాభరణాల రిటైల్ షోరూమ్ లో ఒకటైన పీఎంజే గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రదర్శన మరియు అమ్మకములను కోదాడలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేశారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమలు హాజరై ప్రారంభించారు. పి ఎం జె వంటి షో రూమ్ లలో కొనుగోలు చేయడానికి హైదరాబాద్,విజయవాడ, ఖమ్మం వంటి నగరాలకు వెళ్ళనవసరం లేకుండా కోదాడ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆకర్షణీయమైన డిజైన్లతో ఏర్పాటు చేయడం పట్ల ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన వివిధ రకాల బంగారు, వజ్ర ఆభరణాలను



తిలకించారు. సంస్థ మేనేజర్లు మాట్లాడుతూ వినియోగదారులకు ప్రతి సందర్భానికి సరిపడే ఆభరణాలను రెండు రోజులపాటు సరికొత్త డిజైన్లతో ప్రదర్శన మరియు అమ్మకాలు అందుబాటులో ఉంటాయని కోదాడ పరిసర ప్రాంత ప్రజలు ఇటీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేశినేని శ్రీదేవి సంస్థ మేనేజర్లు, రాజశేఖర్, నాగ, మధన్, సామినేని రమేష్, లైటింగ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రియ తండాలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

**మల్లేపల్లి,, ఆగస్టు 14,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో మంత్రియ తండాలో గిరిజనులు తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు.గిరిజనుల కుల దేవతకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు సాంప్రదాయ నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. పండుగ. తీజ్ అనగా గోధుమ అర్థం.



# చింతలపాణి శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

శ్రీనివాసరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు, ఆగష్టు 14(ప్రజా జ్యోతి):ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతలపాణి శ్రీనివాస్ రెడ్డిని, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. గురువారం ఆలేరు పట్టణంలోని కొలనుపాక రోడ్డులో ఉన్న శ్రీనివాస్ రెడ్డి నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొట్ల పరమేష్, మొరిగాడి వెంకటేష్, పంతం కృష్ణ, కొలుపుల హరినాథ్, పాశికంటి శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి, సరాబు సంతోష్, మధు, శ్రవణ్, ఫయాజ్, బాలరాజు, జమాల్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం

**ఒత్తిడి నుంచి బయటపడేందుకు క్రీడలు దోహదం**

**సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్**



**కోదాడ టౌన్,ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):**

ఒత్తిడి నుంచి బయటపడేందుకు,మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్,అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్ లు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షటిల్ క్రీడా పోటీలను వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. క్రీడలు ఐకమత్యం,స్నేహభావం పెంపొందించడంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఒత్తిడి నుంచి బయటపడేందుకు న్యాయవాదులు, సిబ్బంది క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య, సెక్రటరీ రామకృష్ణ, గేమ్స్ సెక్రటరీ రమేష్ బాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# జాతర మొదటి ఘట్టం ప్రారంభం

**-ముత్యాలమ్మ జాతర పనులకు శ్రీకారం**



**హుజూర్ నగర్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):**

పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ముత్యాలమ్మ జాతర ఈనెల 17,18 తేదీల్లో జరపాలని సోమవారం ముత్యాలమ్మ జాతర కమిటీ నిర్ణయించారు.అందులో భాగంగా గురువారం మొదటి ఘట్టమైన సల్లకుండ ఎత్తే కార్యక్రమం ద్వారా జాతర పనులను శ్రీకారం చుట్టారు. స్థానిక రామాలయం వద్ద ఉన్న బొడ్రాయి వద్ద జాతర కమిటీ నిర్వాహకులు కొబ్బరికాయలు కొట్టి సల్లకుండ పనులు ప్రారంభించారు. గురు, శుక్ర శని ఈ 3 రోజులపాటు హుజూర్ నగర్ పట్టణములోని ప్రతి ఇంటికి వెళ్లి అమ్మవార్లకు బోనాలు, కానుకలు స్వీకరిస్తారు. 17న ఆదివారం పెద్ద ముత్యాలమ్మ తల్లికి, 18న సోమవారం చిన్న ముత్యాలమ్మ తల్లికి, 21న గురువారం కనకదుర్గమ్మ అమ్మవారికి ఉత్సవాలు జరగనున్నాయి. పట్టణ ప్రజలందరూ ముత్యాలమ్మ జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో ఇన్నాళ్ళ పేదోళ్ల కల నెరవేరుతుంది

**నాగారం ఆగస్టు 14 ప్రజా జ్యోతి.**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో ఇన్నాళ్ళ పేదోళ్ల కల నెరవేరుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కడియం పరమేశ్వర్, కన్నెబోయిన వెంకట బిక్షం అన్నారు. గురువారం మండల



కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు పోసే కార్యక్రమంలో పాల్గొని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి తమ సొంత ఇంటి కల నెరవేరుతుందని పేదల పెన్నిధి, అణగారిన కులాల ఆపద్బాంధవుడు, దళిత జాతిలో పుట్టిన దళితరత్నం, గ్రామీణ కార్మిక, కర్షక, సబ్బండ కులాల కష్టాలను కళ్ళార చూసి, తను కూడా ఎర్రటి మండే ఎండల్లో కష్టజీవిగా శ్రమించిన దళిత ముద్దుబిడ్డ, రైతు బిడ్డ, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల ముగ్గు పోయడం జరిగిందని తెలియజేశారు. ఇంకా అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు మరో నెల రోజులల్లో 40 ఇండ్లు 2 వ విడతలో ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుందని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయని నాటి పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలనలో నాయకులే దోచుకొని దాచుకున్నారే తప్ప ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరలేదని నాటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తికాకుండానే, ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ కాకుండానే శిధిలావ్యవస్థలో చేరినవని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. నేడు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు నాణ్యతగా లబ్ధిదారుడే ఇష్టానుసారంగా కట్టుకునేటట్లుగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వమని తెలియజేశారు.

## బూరుగు అంజన్న స్ఫూర్తితో మోడీ కార్పొరేట్ విధానాలపై ఉద్యమిద్దాం

**నార్కట్ పల్లి పల్లి, ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి ):**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ బూరుగు అంజన్న 22 వర్ధంతి సభని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈదులూరు గ్రామంలో బూరుగు అంజయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సభకు ముందుగా అరుణ పతాకాన్ని సీపీఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్ ఆవిష్కరించారు. అఖిల భారత రైతు - కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి బూరుగు అంజయ్య విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా నాయకులు గజ్జి రవి అధ్యక్షత వహించగా సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ అంజన్న భూమి,భుక్తి,విముక్తి పోరాటంలో నిజాం నవాబు, రజాకార్ల కు వ్యతిరేకంగా మట్టిమనుషులను తట్టిలేపి ఉక్కుమనుషులుగా మార్చి,బాంచెన్ దొరా నికాల్మొక్త అన్నా చేతులతోనే బందూకులు పట్టించి పోరాటలవైపు నడిపించాడని అంజన్న చరిత్ర మరువలేనిదని అన్నారు.ఎర్రజెండా వెలుగులో దున్నేవానికే భూమి నినాదంతో జరిగిన నక్సల్బరీ ఉద్యమవైపు నిలబడి రైతు కూలీలను ఐక్యం చేశాడని అన్నారు.కామ్రేడ్ అంజన్న 45 సంవత్సరాలు గ్రామ సర్పంచిగా ఎన్నో అభివృద్ధి పనులు చేశాడని తెలిపారు.కామ్రేడ్ బూరుగు అంజన్న ఎంతోమంది విప్లవకారులకు ఆదర్శంగా నిలిచాడని, జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని కొనియాడారు. అంజన్న స్ఫూర్తితో నేటి యువత ఉద్యమించాలని అన్నారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తుందని, దుయ్యబట్టారు. కార్పొరేట్ కు రాయితీలు ప్రజలపై పన్నుల భారాలతో దోపిడీ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే అన్ని రకాల ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ పరం చేశారని, నేడు అడవులను కూడా ఆదాని అంబానీలకు కట్టబెడుతున్నారని, అందులో భాగంగానే ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసీలను మావోయిస్టులను అత్యంత క్రూరంగా ఎన్కౌంటర్ల పేరిట హత్యలు చేస్తున్నారని తీయబెట్టారు. ఈ విధానాలపై ప్రజలు పోరాడాలని, అదే కామ్రేడ్ బూరుగు అంజయ్య కు నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అయితగోని నారాయణ, సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ నాయకులు బూరుగు సత్తయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిడోజు వెంకటేశ్వర్లు, బివి చారి, బండారి వెంకన్న, సిలువేరు జానయ్య, రావుల లింగయ్య, వేముల శంకర్, బూరుగు లక్ష్మమ్మ, బొబ్బలి పార్వతమ్మ, తాలూకా ఎంకన్న, జానపాటి దేవయ్య, పెరక శారద, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి : మున్సిపల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి

చౌటుప్పల్, ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి ) : విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి తెలిపారు. స్థానిక కస్తూరిబా పాఠశాలలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చిక్క శ్రీను



సహకారంతో జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థినిలకు కమిషనర్ వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా టీ షర్టు, షూస్ బహూకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చదువుకుంటే మన భవిష్యత్తు మారుతుందని, ప్రభుత్వ పాఠశాలలో ఎంతో ప్రావీణ్యమున్న ఉపాధ్యాయులు ఉంటారని, వారు చెప్పిన విధంగా విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలను సాధించాలని, తల్లిదండ్రుల పేర్లను, స్కూల్ పేరును నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ప్రతినిధులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**చౌటుప్పల్, ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి ) :**

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు. పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎల్లంబావి గ్రామంలో గురువారం మత్తు పదార్థాల నిర్మూలన, సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు



నిర్వహించారు. అంతకుముందు గంజాయి, మత్తుపదార్థాలు, సారా, అక్రమ ఇసుక, ఇతర ప్రాంతాల మద్యం రవాణా కాకుండా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత తన జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ అడిగితే చెప్పకూడదని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# 108 సిబ్బంది సమయస్ఫూర్తితో గర్భిణీ మహిళకు సుఖ ప్రసవం

## పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చిన మీనాక్షి

**చౌటుప్పల్, ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి ) :**



ఆయన గైనకాలజిస్ట్ డాక్టర్ కాదు, ఎంబీబీఎస్ కూడా చదవలేదు, అయినా తనకున్న పరిజ్ఞానము, అవగాహన, కుటుంబ సభ్యుల సహకారంతో 9 నెలలు నిండిన నిండు గర్భిణీకి తప్పనిసరి పరిస్థితులలో సమయస్ఫూర్తిగా వ్యవహరించి తన 108 అంబులెన్స్ లోనే సుఖ ప్రసవం చేసి అందరి మన్ననలు పొందాడు. తెలిసిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపూరం గ్రామానికి చెందిన నిండు గర్భిణి మీనాక్షి కి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ సిబ్బందికి కుటుంబ సభ్యులు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ ని దండు మల్కాపురం గ్రామం నుంచి చౌటుప్పల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకువెళ్తున్న సమయంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో వెంటనే కాన్పు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించిన ఈఎంటి వినయ్ కుమార్ అంబులెన్స్ లోనే గురువారం తెల్లవారుజామున 3:35 గంటల ప్రాంతంలో సుఖ ప్రసవం చేశారు. మీనాక్షి పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం కోసం చౌటుప్పల్ పట్టణంలోని సిహెచ్ సి కి తీసుకు వెళ్లారు. సమయం స్ఫూర్తిగా వ్యవహరించిన ఈఎంటి వినయ్ కుమార్ ను, పైలెట్ లింగస్వామి ని కుటుంబ సభ్యులు ప్రశంసించారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం




**నాంపల్లి, ఆగస్టు,14(ప్రజా జ్యోతి):**

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నాంపల్లి మండలం ఏపీఎం శోభారాణి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఏర్పాటుచేసిన నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామ సంఘాలలో సంఘంలో లేని వారిని కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలి. వృద్ధ మహిళలు 60 సంవత్సరాలు పైబడిన వారి మహిళలను సంఘాలు ఏర్పాటు, కిషోర్ బాలికల సంఘాల ఏర్పాటు, దివ్యాంగుల (పిడబ్ల్యుడి) సంఘాలు చేయాలని ఆమె సూచించారు. అలాగే పీహెచ్సీ డాక్టర్ తరుణ్ కుమార్ మాట్లాడుతూ వానాకాలం సీజన్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మహిళా సంఘాల సభ్యులకు సూచించారు.ఈ సమావేశంలో మండల సమైక్య అధ్యక్షులు, కార్యదర్శి కోశాధికారి మరియు గ్రామ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు ఉపాధ్యక్షులు మండల సీసీలు సత్యనారాయణ ,సావిత్రి స త్యం,నాగమణి ,శ్రీశైలం ,అకౌంటెంట్ గీత ,ఆపరేటర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**కోదాడ టౌన్, ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డులో గల కొత్తపల్లి లక్ష్మమ్మ అనే వృద్ధురాలు మృతి చెందినది వారు ఉండటానికి ఇల్లు కూడా లేని నిరుపేద కుటుంబం కావడంతో లక్ష్మమ్మ అంత్యక్రియలకు వార్డులోని సమభావన సంఘాల మహిళలు కొంతమంది ప్రజలు ఆర్థిక సహాయం చేసి మరణించిన వృద్ధురాలి భర్త కొత్తపల్లి ముత్తయ్యకు 8850 ఆర్థిక సహాయం చేసి తమ వంతుగా ఆ కుటుంబానికి అండగా నిలిచారు ఈ కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్ చెరుకుపల్లి అఖిల గంధం రాణి సూరపల్లి సత్య కుమారి ఇంకా మహిళా సంఘాల నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గంధం యాదగిరి కాంపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా బండి మోహన్ బాబు బాధ్యతలు స్వీకరణ

**హుజూర్ నగర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**




హుజూర్ నగర్ నూతన ఎస్సైగా బండి మోహన్ బాబు పదవి బాధ్యతలు స్వీకరించారు.గతంలో హుజూర్ నగర్ ఎస్సైగా విధులు నిర్వహించిన ముత్తయ్య నాగార్జునసాగర్ బదిలీ కావడంతో హుజూర్ నగర్ ఎస్ ఐగా బండి మోహన్ బాబు నూతన బాధ్యతలు చేపట్టారు. గతంలో మిర్యాలగూడలో విధులు నిర్వర్తించి మిర్యాలగూడ నుండి నల్లగొండ వి ఆర్ కు వెళ్లి నల్లగొండ వీఆర్ నుంచి హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ వచ్చారు. ఈ సందర్భంగా మోహన్ బాబు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తానని పేర్కొన్నారు. ( వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు.

## మంత్రియ తండాలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

**మల్లేపల్లి,, ఆగస్టు 14,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో మంత్రియ తండాలో గిరిజనులు తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు.గిరిజనుల కుల దేవతకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు సాంప్రదాయ నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. బంజారా,



లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ. తీజ్ అనగా గోధుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్లి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు గోధుమలను తొమ్మిది రోజులు బుట్టలో నానబెట్టి, బుట్ట వద్ద ప్రతి రోజు సాయంత్రం సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వ హించి సంతోషంగా నృత్యాలు చేశారు. తొమ్మిదో రోజు పూర్తయ్యే నాటికి మొలకల్తో కొన్నింటిని గిరిజన పెద్దల తలపాగాల్లో వేసి మిగిలినవాటిని సమీపంలోని చెరువులో వదిలారు.

## ఘనంగా బిజెపి హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**మిర్యాలగూడ, ఆగస్టు 14,( ప్రజాజ్యోతి ):**




మిర్యాలగూడ పట్టణంలో గురువారం బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఫ్లైఓవర్ నుండి రాజీవ్ చౌరస్తా వరకు నాయకులు, విద్యార్థులు జాతీయ జెండాలు చేతభూని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు సాదినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశ అభివృద్ధి, రక్షణ, సంక్షేమంలో విద్యార్థులు యువకులు భాగస్వామ్యం కావాలన్నారు. ఆపరేషన్ సింధూర్ తో భారత్ యొక్క సైనిక శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమపార్జన చేసిన అమరవీరుల చరిత్రను తెలుసుకోవాలని, వారిని ఆదర్శంగా తీసుకొని దేశ రక్షణలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు సైదులు, పురుషోత్తం రెడ్డి, సత్యప్రసాద్, సజ్జల నాగిరెడ్డి, కొండేటి సరిత, ఎడ్ల రమేష్, టి హనుమంత రెడ్డి, చిలంచర్ల అభి, బంటుగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరపాలి

**అనంతగిరి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):**



మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 9.00 గంటలకు కొండపల్లి వాసు ఇంటి దగ్గర జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి తెలిపారు ఇట్టి కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, మండల సమన్వయ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు,వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి

**హాలియా,ఆగస్టు14(ప్రజా జ్యోతి)**

వ్యవసాయ పొలంలో మోటర్ ఆన్ చేయడానికి వెళ్లిన రైతు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు.ఘటన నల్గొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లి గ్రామ శివారులో గురువారం ఉదయం చోటుచేసుకుంది.హాలియా హెడ్ కానిస్టేబుల్ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం శ్రీరామ్ పల్లి గ్రామానికి చెందిన కూరాకుల లక్ష్మయ్య (45)అనే రైతు కొత్తపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నాడు. గురువారం ఉదయం ఏడు గంటల సమయంలో తన వ్యవసాయ భూమి వద్ద గల మోటార్ దగ్గరికి వెళ్లి ఆన్ చేసే క్రమంలో విద్యుత్ ఘాతానికి గురై లక్ష్మయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య సువర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ అదే తెలిపారు.



# మనిషి ప్రాణం కంటే వీధికుక్కల ప్రాణమే ముఖ్యమా

చండూరు ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి):



వీధి కుక్కల బారిన పడి తెలంగాణ అంతట పసిపిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు ఎందరో కుక్క కాటుకు బలైపోతున్నారని రాష్ట్రంలో రోజురోజుకు కుక్క కాటు మరణాలు పెరిగిపోతున్న ప్రభుత్వానికి పట్టింపు లేకుండా పోయిందని, మనిషి ప్రాణం కంటే వీధి కుక్కల ప్రాణమే ముఖ్యమా అని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సృష్టిలో అన్ని ప్రాణుల్లోకెల్లా మనిషి ప్రాణం అత్యంత విలువైందని, మనిషి ప్రాణానికి ముప్పు తెచ్చే ఏ ప్రాణి నైనా నివారించాల్సిందేనని అన్నారు. కాగా వీధుల్లో వీధి కుక్కలు సృష్టించే వీరంగాన్ని కుక్క కాటుకు గురై రోదిస్తున్న బాధిత కుటుంబాలను అద్దాల మేడలో ఉండే జంతు ప్రేమికులు కళ్ళు తెరిచి చూడాలన్నారు.

# స్పందనకు వందనం

## ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన ఎమ్మెల్యే కుంభం

### వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు చేయాలని అధికారులకు ఆదేశం

వలిగొండ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)

భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై వలిగొండ డిబీఆర్ గార్డెన్ నుండి అక్కంపల్లి వరకు నడిరోడ్డుపై ప్రమాదకరమైన గుంతలతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్న వార్త ఆదమరిస్తే అంతే సంగతులు... ఆగస్టు 6న ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించి గురువారం రోడ్డుపై ఉన్న ప్రమాదకరమైన గుంతలను ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు.

అనంతరం ఆయన వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే మరమ్మత్తు పనులు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

07 Aug 2025 - Page 6

ఆదమరిస్తే అంతే సంగతులు..

ప్రమాదకరంగా మారిన రోడ్డుపై గుంతలు ఇబ్బందులకు గురౌతున్న వాహనదారులు

వలిగొండ ఆగస్టు 6( ప్రజా జ్యోతి):

భువనగిరి - చిట్యాల ప్రధాన రహదారిపై రోజు వందలాది వాహనదారులు, ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. వలిగొండ పట్టణ శివారులోని డిబీఆర్ గార్డెన్ నుండి అక్కంపల్లి వరకు నడిరోడ్డుపై వర్షాలకు రోడ్డు దెబ్బతిని రోడ్డు మధ్యలో లోతైన గుంతలు ఏర్పడి రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై హైదరాబాద్ కు వెళ్లాలంటే ఈ మార్గం ద్వారానే ప్రయాణం చేయాల్సి ఉంటుంది.రోడ్డుపై లోతైన గుంతలు ఏర్పడడం వల్ల వర్షం రావడంతో గుంతలో నీరు రోడ్డుకు సమాంతరంగా నిలిచి ఉండటంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంతలకు మరమ్మత్తులు చేయించాలని వాహనదారులు ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.



# వరద సహాయక చర్యల్లో... అండగా బిఎల్ఆర్ బ్రదర్స్

## పట్టణ ప్రజల హర్షం

మిర్యాలగూడ, ఆగస్టు 14,(ప్రజాజ్యోతి):





సామాజిక సేవతో ప్రజాభిమానం చూరగొన్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) స్ఫూర్తితో బి ఎల్ అర్ బ్రదర్స్ ఫౌండేషన్ సభ్యులు సందర్భం ఏదైనా ఆపత్కాలంలో ప్రజలకు సేవలు అందిస్తూ ముందుకు వెళుతున్నారు... ప్రస్తుతం భారీ వర్షాల నేపథ్యంలో వాగులు వంకలు కాలువలు వరద ప్రవాహం పోటెత్తి, లోతట్టు ప్రాంతాలు



జలమయం అవుతున్న సమయంలో సహాయక చర్యల్లో




పాలుపంచుకొని తమ సేవ భావాన్ని నిరూపించుకుంటున్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం ఫ్లైఓవర్ డిమార్ట్ కు వెళ్లే రోడ్డు లో వర్షాలకు భారీ గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మున్సిపల్ సిబ్బంది సహకారంతో గుంతలను పూడ్చివేశారు. పలు వార్డులలోని లోతట్టు ప్రాంతాలలో వరద నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గమనించి కాలువలను జెసిబి తో శుభ్రపరిచి వరద నీటిని మళ్లించారు. అత్యవసర సమయంలో ప్రజాసంక్షేమం కోసం బి ఎల్ఆర్ బ్రదర్స్ చేస్తున్న సేవను ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, గుంజ శ్రీనివాస్, 25వ వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, అబ్దుల్లా, బూడిద సైదులు, పాతూరి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ



మఠంపల్లి ఆగస్టు 14 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండలం కేంద్రంలో గురువారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నాయకులు జాతీయ జెండాలు చేతభూని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంకట శివ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశ అభివృద్ధి, రక్షణ,సంక్షేమంలో విద్యార్థులు యువకులు భాగస్వామ్యం కావాలన్నారు.ఆపరేషన్ సింధూర్ తో భారత్ యొక్క సైనిక శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు.ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమపార్జన చేసిన అమరవీరుల చరిత్రను తెలుసుకోవాలని,వారిని ఆదర్శంగా తీసుకొని దేశ రక్షణలో భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శివాజీ నాయక్,త్రిపురం శ్రీనివాస్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,పందిరి నరసింహారెడ్డి,సాముల పాల్గొన్నారు.

## దేశభక్తి, చైతన్యాన్ని పెంపొందించడానికే “తిరంగా ర్యాలీ”

### - రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)

ప్రజల్లో దేశభక్తితో పాటు చైతన్యాన్ని పెంపొందించడానికే ఈ తిరంగా ర్యాలీ అని రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా నుండి మండల భాజపా ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి మండల బిజెపి అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లెకాడి బసవయ్య జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మేకల చొక్కా రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు గోదాసు లింగస్వామి పట్టణ కార్యదర్శి గోరంకొండ ప్రభాకర్ మండల కార్యదర్శి దోసపాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ భూములలో చెట్లు నరికినవారి పై కఠిన చర్యలు తప్పవు





చండూరు ఆగస్టు 14( ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామంలోని 150 సంవత్సరాల నుండి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం,దేవాలయం వద్ద మర్రిచెట్టు గ్రామ కంఠం గల భూమిలో ఉన్నది. దేవాలయం పక్కన ఉన్న రైతు మేకల యాదగిరి రెడ్డి తన పశువులను సొంత అవసరాలకు వాడుకోవడమే కాకుండా దేవాలయ మర్రిచెట్లను అమ్ముకోవడం జరిగింది.కొనుగోలు చేసిన వ్యక్తి గుర్రంపోడు మండలం వట్టికోడు గ్రామస్తుడు కుమ్మరి కృష్ణయ్య కట్టే వ్యాపారి మర్రిచెట్లను నరుకుతుండగా గ్రామస్తులు గమనించి గ్రామ అధికారైన పంచాయతీ సెక్రెటరీ కి విషయం తెలియజేయగా తను గ్రామానికి చేరుకొని చండూరు ఎమ్మార్వో కి సమాచారం ఇవ్వగా ఆర్ ఐ నీ సంఘటన స్థలానికి పంపించి మర్రి చెట్లను నరకకుండా ఆపివేసి చండూర్ పోలీస్ స్టేషన్ కు సమాచార ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది డీసీఎంను కట్టే వ్యాపారిని స్టేషన్ వద్దకు తీసుకెళ్లడం జరిగినదని స్థానికులు తెలిపారు. చండూర్ ఎమ్మార్వో సర్వే చేసి దేవాలయ భూమి చుట్టూ హద్దులు చూపిస్తామన్నారు.ఎవరైనా దేవాలయ భూములను ఆక్రమించిన చెట్లను నరికిన అమ్మిన వారిపై కొన్ని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే దేవాలయం వద్ద ఉన్న చెట్లను నరికి వేయకుండా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. ఉదయ్,డి వై రేంజ్ ఆఫీసర్ ఎం. రాములు సంఘటన స్థలానికి చేరుకొని చెట్లు నరికిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## దేశ ప్రజలను ఐక్యం చేసేందుకే హర్ఘర్ తిరంగా యాత్ర

### - రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీదేవి రెడ్డి

నార్కట్ పల్లి, ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి):

పట్టణ కేంద్రంలో గురువారం రోజున హర్ ఘర్ తిరంగా యాత్రను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ



రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంత శ్రీదేవి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సం పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా యాత్రలను నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరి మనసులో దేశ భక్తి ఉండాలన్నారు. స్థానిక ఎస్ఐ దగ్గుల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తుతో కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి 70 మీటర్ల తిరంగ జెండాతో తిరంగ యాత్ర విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

# పొంగిన వాగులు... జలమయమైన లోతట్టు ప్రాంతాలు







## పలు గ్రామాలకు రాకపోకలు బంద్

## రాయినిపాలెంలో కూలిన ఇల్లు

మిర్యాలగూడ, ఆగస్టు 14,( ప్రజాజ్యోతి ):

భారీ వర్షాల నేపథ్యంలో వరద పోటెత్తి కాలవలు, చెరువులు రోడ్లపై ప్రవహిస్తుండటంతో మిర్యాలగూడ డివిజన్లో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలు వ్యవసాయ పొలాలు జలమయమయ్యాయి. ముఖ్యంగా రామన్నపేట - లవుడితండా ల మధ్య అడవిదేవులపల్లి రహదారిలో ఉన్న వాగు పొంగి పొర్లడంతో ఆ రూట్ లో గ్రామాలకు రాకపోకలు బంద్ అయిపోయాయి. వేములపల్లి మండలంలోని లక్ష్మీదేవి గూడెం వద్ద ఆమనగల్లు చెరువు వరద ఉధృతి రోడ్డుపై పెద్ద ఎత్తున ప్రవహిస్తుండటంతో వేములపల్లి మండలం మీదుగా భీమారం - సూర్యాపేట మార్గంలో రాకపోకలు బంద్ అయ్యాయి. మిర్యాలగూడ మండలంలోని రాయినిపాలెం లో గున్ రెడ్డి రవీందర్ రెడ్డి కి చెందిన ఇల్లు వర్షానికి నాని కూలిపోయింది. మిర్యాలగూడ పట్టణం పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయంగా



మారాయి. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లు పలు ప్రాంతాల్లో పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు.

# దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యం ఖూనీ

### ఆధారాలతో దొంగ ఓట్లను బయటపెట్టిన రాహుల్ గాంధీ
### ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం
### దొంగ ఓట్లతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి
### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి
### దొంగ ఓట్లపై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నల్లగొండలో నిరసన

నల్లగొండ ఆగస్టు 14(ప్రజా జ్యోతి)

దొంగ ఓట్లతో బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పిలుపుమేరకు దొంగ ఓట్లపై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండలో నిరసన వ్యక్తం చేశారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి ఎన్జీ కళాశాల వద్ద రోడ్డుపై నిరసన వ్యక్తం చేసి ప్లే కార్డులు ప్రదర్శించారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దొంగబట్టతో మూడోసారి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం లాంటిదని అన్నారు. ఒక్క అడ్రస్ తో వందలాదిమందికి ఓటు హక్కు కల్పించి ఓటు వేయించారని ఆరోపించారు. దొంగ ఓట్లన్నీ బిజెపి నాయకులే నమోదు చేయించారని ధ్వజమెత్తారు. ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆధారాలతో సహా వీటిని బయటపెట్టిన కేంద్ర ఎన్నికల సంఘం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో దొంగ ఓట్లను నమోదు చేయించారని తెలిపారు. బిజెపి నాయకులు ప్రజాస్వామ్యానికే తూట్లు పొడిచే విధంగా వ్యవహరించారని విమర్శించారు. అభివృద్ధి చెందిన దేశాలలో బ్యాలెట్ ఓటింగ్ నడుస్తుందని అన్నారు. దొంగ ఓట్లతో, ఈవీఎంల ట్యాంపరింగ్ తో కేంద్రంలో బిజెపి మూడోసారి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్య ఓట్ల మధ్య ఓట్ల శాతం కొద్ది మాత్రమే తేడా ఉందని అన్నారు.ఈసీతో బిజెపి కుమ్మక్కై దొంగ ఓట్లు వేస్తున్నారని గతంలోనే రాహుల్ గాంధీ చెప్పడం జరిగిందన్నారు. ఇప్పుడు అదే నిజమైందని పేర్కొన్నారు. దీనిపై ఈసీ కూడా ఇప్పటివరకు సమాధానం చెప్పకుండా దాటవేస్తుందని ఆరోపించారు. ఓట్లకు సంబంధించి డిజిటల్ డేటాను ఇవ్వకుండా ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. దొంగ ఓట్లపై ఇప్పటికైనా కమిషన్ వేసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. బిజెపి కేవలం దొంగ ఓట్లతో మాత్రమే అధికారంలోకి వచ్చిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప, గాజుల సుకన్య, నల్లగొండ పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సురెడ్డి సరస్వతి , ఎగ్గడి సుజాత, రాష్ట్ర కార్యదర్శి షేక్ జాను, జిల్లా కార్యదర్శి జక్కలి లలిత, జిల్లా ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకి, జిల్లా కార్యదర్శి సదాలక్ష్మి, మీరా,ఈ. రుద్రమ్మ, నిర్మల, పందిరి రాధ, జుబేదా బేగం, కారింగు పల్లవి, నవనీత, బొబ్బిలి స్వరూప రెడ్డి, పుష్పలత, వెంకటమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## డీఈవో బొల్లారం బిక్షపతి





**హాలియా,ఆగస్టు14(ప్రజా జ్యోతి) :**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నల్లగొండ జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. గురువారం హాలియా పట్టణంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహాల్లో నివసించే విద్యార్థులకు పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కల్పించారు.హాస్టల్స్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒక వేదిక అని అన్నారు.సద్వినియోగం చేసుకున్నట్లయితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో ఆయన వెంట రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జెల్లా వెంకటేశం అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి ) : కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన ఒక మంచి నాయకుడు జెల్ల వెంకటేశం అని, ఆయన మరణం పార్టీ కి తీరని లోటని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన జెల్ల వెంకటేశం గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కొయ్యలగూడెం గ్రామానికి వెళ్లి జెల్ల వెంకటేశం మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియలలో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, నాయకులు వరకాంతం జంగారెడ్డి, మాచర్ల సంతోష్ కుమార్,గుర్రం సత్తి రెడ్డి,ఎర్రగుంట వెంకటేశం, రాసాల జంగయ్య,దాచేపల్లి మనోహర్ గుప్త తదితరులు ఉన్నారు.



# అవమానాన్ని భరించలేక వ్యక్తి మృతి

### –న్యాయం చేయాలంటూ జాతీయ రహదారిపై రాస్తారోకో

**మునగాల ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):–**

మునగాల మండల కేంద్రానికి చెందిన సిరికొండ రాజేష్(40)తండ్రి వెంకటేశ్వర్లు గత మూడు రోజుల క్రితం పురుగుల మందు (గడ్డి మందు) తాగి ఖమ్మం లోని శ్రీ రక్ష ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గత బుధవారం రాత్రి 1. 15 నిమిషాలకు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సిరికొండ రాజేష్ వృత్తిపరంగా రైతు. అతనికి భార్య సునీత (38), ముగ్గురు పిల్లల సంతానం. అదే గ్రామానికి చెందిన దేవర వెంకటరెడ్డి అలియాస్ లిఫ్ట్ వెంకటరెడ్డి, పెద్దబ్బాయి, బొంతు విజయ్ కుమార్ అనువారు గత కొద్ది రోజులుగా మృతుడైన సిరికొండ రాజేష్ ఎలక్ట్రికల్ స్టార్టర్లు ,మోటర్లు దొంగతనం చేశాడు అని తప్పుడు దొంగతనం ఆరోపణలు చేయడంతో పాటు పదేపదే తన ఇంటికి పోలీసులు వచ్చి ఒత్తిడి చేయడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి చనిపోయాడు. మృతదేహాన్ని ఖమ్మం నుండి కోదాడ గవర్నమెంట్ హాస్పిటల్ కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతదేహంతో మునగాల మండల కేంద్రంలోని గణపవరం క్రాస్ రోడ్ లో కుటుంబ






సభ్యులు ధర్నాకు దిగగా అక్కడకు చేరుకున్న మునగాల సిఐ రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో శాంతియుతంగా అంత్యక్రియలు కుటుంబ సభ్యులు నిర్వహించారు. మునగాల గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మునగాల, కోదాడ, హుజూర్నగర్ సిఐలు తమ పరిధిలోని స్టేషన్ ఎస్ఐలు ,సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు అని మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# మువ్వన్నెల జెండా రంగుల విద్యుత్ కాంతులతో పరుగులు తీస్తున్న కృష్ణమ్మ

### విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న సాగర్ ప్రాజెక్టు

### సాగర్ ప్రాజెక్టు నుంచి 26 క్రస్టు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల

**నాగార్జునసాగర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుంది ఈ అద్భుత దృశ్యాలను చూసేందుకు సందర్శకులు భారీగా తరలివస్తున్నారు,గురువారం రాత్రి ప్రాజెక్టుకు మువ్వన్నెల జెండా రంగుల విద్యుత్ కాంతుల వెలుగుల్లో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది,ఈ అద్భుత దృశ్యాలను చూసి తిలకిస్తున్న పర్యాటకులు సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది,ఇన్ ఫ్లో 172590 క్యూసెక్కులుగా ఉంది,ప్రాజెక్ట్ అధికారులు ప్రధాన డ్యాం26 రేడియల్ క్రస్ట్ ఐదు అడుగుల మేర ఎత్తి 2,02,956



క్యూసెక్కుల నీటిని దిగువకు విడదలచేస్తున్నారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు, కాగా ప్రస్తుత నీటిమట్టం 587.20 అడుగులకు చేరుకుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.6838,టీఎంసీల నీరు నిల్వ ఉంది.సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 1,540,క్యూసెక ్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా29,516క్యూసెక్కులు,క్రస్ట్ గేట్లు ద్వారా20, 3502 క్యూసెక్కులు ఎస్ఎల్బీ సీద్వాం ా2,400 క్యూసెక్కులు మొత్తం నీటి విడుదల 2,35,925 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు నుంచి దివ్వకు విడుదలవుతుంది.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**నల్గొండ ఆగస్టు 14(ప్రజా జ్యోతి)**

పట్టణంలోని షేర్ బంగ్లా వద్ద ఉన్న మాల్ బౌలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో కోలాటం పాటలు పాటలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఆనంద ఉత్సవాలతో ఉట్లు కొట్టారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలోహెడ్మాస్టర్ ఎండియూసుఫ్, ఉపాధ్యాయులు యాలాద్రి, హబీబ్ రెహమాన్ జుబేర్, సుశీల, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఘనంగా కొల్లోజు శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

**చిట్యాల ఆగస్టు 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

లయన్స్ క్లబ్ చిట్యాల ఆధ్వర్యంలో కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాలువా లతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ మెంబర్స్ నర్సింహా గౌడ్, మాధవ రెడ్డి, పందిరి శ్రీనివాస్, మరగొని ఆంజనేయులు, పొన్నం లక్ష్మయ్య, పంతంగి కరుణాకర్, జూలకంటి వేణు గోపాల్ రెడ్డి, వరకాంతం భాస్కర్ రెడ్డి, మెటే విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండకి తలమానికం కానున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి

రూ.5 కోట్లతో నేషనల్ హైవే నిధుల ద్వారా నిర్మాణం

నేడు శంకుస్థాపన చేనున్న రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నిధుల మంజూరు పట్ల కేంద్ర మంత్రి గడ్కర్ కి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి కృతజ్ఞతలు




**నల్లగొండ ఆగస్టు 14(ప్రజా జ్యోతి)**

నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్ ముందు నూతనంగా నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి లిఫ్ట్ , ఎలివేటర్ నల్లగొండ పట్టణానికి తలమానికం కానుంది. రూ.5 కోట్లతో నేషనల్ హైవే నిధుల ద్వారా ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, పాదాచారులకు ఇబ్బందులు కలకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్రమంత్రి నితీష్ గడ్కరిని కలిసి నిధులు మంజూరు చేయించారు.నల్లగొండ పట్టణంలోని సిద్ధార్థ కాలనీ, మరియ మాత టెంపుల్, బిషప్ హౌస్, అబ్బాసియా కాలనీ రోడ్డు దాటే పిల్లలు, పాదాచారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నల్లగొండ పట్టణంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఈ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు శుక్రవారం ఉదయం 11:30 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. కాగా, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల కేంద్ర మంత్రి గడ్కర్ కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# మైనర్ బాలికపై అత్యాచారం నిందితుడికి ఉరిశిక్ష

నల్గొండ కోర్ట్ సంచలన తీర్పు

హర్షం వ్యక్తం చేసిన బాధిత కుటుంబ సభ్యులు

తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్




**నల్లగొండ ఆగస్టు 14(ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని న్యాయస్థానం గురువారం ఫోక్సో కోర్ట్ న్యాయమూర్తి రోజా రమణి సంచలన తీర్పు వెలువరించారు.మైనర్ బాలిక అత్యాచారం, హత్య కేసులో జిల్లా అదనపు జడ్జి ఎస్సీ,ఎస్టీ కోర్టు ఈ మేరకు కీలక తీర్పు వెలువరుస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి నల్లగొండ జిల్లా కేంద్రం లో 2013 ఏప్రిల్ 28న వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 11 ఏళ్ల మైనర్ బాలికపై మన్యం చెల్క ప్రాంతం లోని హైదర్ ఖాన్ గూడలో అత్యాచారం చేసి, చున్నీతో ఉరివేసి చంపి మురికి కాలవలో పడేసిన కే సులో నిందితుడు మహమ్మద్ ముక్రం పైన మృతురాలి తండ్రి పిర్యాదు మేరకు నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో 376 ఏ,302, 201 సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి పూర్తి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా విచారణ జరిపిన జిల్లా అదనపు, ఎస్సీ, ఎస్టీ కోర్టు అత్యాచారం, ఫోక్సో కేసు కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించి తీర్పులో భాగంగా మర్డర్, ఫోక్సో కేస్ లో వేర్వేరుగా మరణశిక్ష డబల్ డెత్ పెనాల్టీతో పాటు రూ.లక్షా పదివేలు జరిమానా విధిస్తూ బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని తీర్పు విలువరించారని జిల్లా ఎస్పీతెలిపారు. తప్పుచేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని అన్నారు.అలాగే ఎలాంటి కేసులో అయిన సాక్షులను భయపెట్టడం గాని, తప్పుదోవ పట్టించడం గాని, అదే విధంగా రాజీపడాలని ఎవరైనా ఒత్తిడి చేస్తే పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని, అట్టి వారి పై చర్యలు తప్పవని తెలిపారు. ఇ లాంటి పోక్సో కేసులలో ప్రభుత్వమే పరిహారం చెల్లిస్తుందని తెలిపారు.ఈ కేసులో సరి అయిన సాక్ష్యదారా లు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దా ఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ విజయ కుమార్ డీఎస్పీ, అలాగే ప్రాసెక్యూషన్ కు సహకరిం చిన డీఎస్పీ శివరాంరెడ్డి, సిఐ రాజ శేఖర్ రెడ్డి,1 టౌన్ పీఎస్, ఎస్సై గుత్తా వెంకట్ రెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కందుగుల శ్రీవాణి, దామోదరం శ్రీవాణి మరియు వేముల రంజిత్ కుమార్,సి డి ఓ యస్ వెంకటేశ్వర్లు, రాంబాబు లైజన్ అధికారులు నరేందర్, మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలో అభినందించి సన్మాని%శీ%చారు. ఈ సందర్భంగా నిందితునికి మరణశిక్ష పడే విధంగా కృషి చేసిన పోలీసు అధికారుల కు మరియు పబ్లిక్ ప్రాసెక్యూటర్ కు,మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ పోలీసు వ్యవస్థ మరియు న్యాయ వ్యవస్థ పై పూర్తి నమ్మకం, విశ్వాసం ఈ తీర్పుతో కలిగిందని హర్షం వ్యక్త%శీ% చేశారు.

# అభివృద్ధి కార్యక్రమాల అమలులో మండల ప్రత్యేక అధికారుల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆగస్టు 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

అభివృద్ధి కార్యక్రమాల అమలులో మండల ప్రత్యేక అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రత్యేక అధికారులు మండలాలలో గుర్తించిన సమస్యను తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వెంటనే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తరచు వారి మండలాల్లో పర్యటిస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సవ్యంగా అమలు చేసేందుకు కృషి చేయాలని అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రత్యేకించి మండలాలను సందర్శించి విద్య, వైద్యం, ఇతర పథకాల అమలు తీరుపై మండల ప్రత్యేక అధికారులు ఫోటోలతో సహా నివేదికలు సమర్పించాలని ఇదివరకిచ్చిన ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారులు సమర్పించిన నివేదికలపై ఆమె మండలాల



వారిగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, కేజీబీవీలు, హాస్టళ్ల సందర్శనతో పాటు, మండలాలలో వివిధ ప్రభుత్వ సంస్థల సందర్శన, అధికారుల పనితీరుపై నివేదికలను అందజేశారు. సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల సందర్శన సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించాలని, వారిని విద్య వైపు ప్రోత్సహించాలని చెప్పారు. యూరియా పై సమీక్షిస్తూ యూరియా కొరతను దృష్టిలో ఉంచుకొని జిల్లా రైతులకు మాత్రమే యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో యూరియా బయటికి పోకుండా చూడాలని, మండలాలకు వెళ్ళినప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలన్నారు .ఆయా మండలాలలో సమస్యలను తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్థికపరమైనవి కానీ వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, ఒకవేళ ఆర్థికపరమైన వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. అధికారులందరూ కలిసికట్టుగా పనిచేసి నల్గొండ జిల్లాను మరింత అభివృద్ధి పరిచే విధంగా కృషి చేయాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

